క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోండి



భోజరాజపురం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్‌ఓ సూర్యకళ

దత్తిరాజేరు: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోవాలని గజపతినగరం ఆర్‌ఓ (విజయనగరం ఆర్డీఓ)సూర్యకళ అన్నారు. గుచ్చిమి పంచాయతీ భోజరాజపు రం గ్రామస్తులు గతంలో ఎన్నికలు బహిష్కరిస్తామని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు గురువారం ఆ గ్రామంలో ఆర్‌ఓ పర్యటించారు. గ్రామస్తులను కలిసి వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని, ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలోని షికారుగంజి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో గురువారం చేరాయి. పార్టీ లో చేరిన వారికి ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు తన స్వగ్రామం చొదంతివలసలో కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన పైడిరాజు, కృష్ణ, చోడిపల్లి రాము, అప్పన్న తదితరులు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావా లని వైఎస్సార్‌సీపీలో చేరామని చెప్పారు. షికారుగంజి సర్పంచ్ సుంకరి వెంకటరావు, మాజీ సర్పంచ్ సాముర్తోతు వెంకటరావు, సీనియర్ నాయకుడు చెల్లూరి వెంకటరావు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

వేపాడ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో డాక్టర్ ధరణి 46 మంది గర్భిణులకు గురువారం వైద్యపరీక్షలు చేశారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి జాగ్రత్తలు సూచించారు. క్రమం తప్పకుండా వైద్యతనిఖీలు చేయించుకోవాలని,మందులు వాడాలని, ఆస్పత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు.

మంచి చేశాం.. మద్దతు పలకండి

- ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్(గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగిందని, మంచి చేసే ప్రభుత్వానికి మరోసారి అవకా శం కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కో–ఆర్డినేటర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. గరివిడి మండలంలోని కుమరాం గ్రామంలో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధా న్యం ఇస్తూ సీఎం జగన్ పాలన సాగించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయని విధంగా గ్రామ



కుమరాంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు

సచివాలయ వ్యవస్థను నెలకొల్పి మహాత్మా గాంధీ కలలుగ న్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు గ్రామాల్లోనే అందజేస్తున్నామని వివరించారు. వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్ అందజేశామన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారన్నారు. ఇంత కాలం ఎక్కడున్నారో తెలియని టీడీపీ నాయకులంతా ఇప్పుడు గ్రామాల్లోకి వస్తున్నారని, ఓట్ల కోసం బూటకపు హామీలు ఇస్తున్నారని, వారి మాయమాటలను నమ్మవద్దని సూచించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స సత్యనారాయణను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ రఘుమండ శ్రీదేవి, నాయకులు రఘుమండ చంద్రకుమార్, రఘుమండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచేస్తారు

గుర్ల: దగా,మోసం, వంచనకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అని, ఆయన్ని నమ్మి ఓటేస్తే నట్టేట ముంచేస్తారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పోలాయవలస, తెట్టంగి, దేవునికణపాక, రౌతుపేటలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్హులంద రికీ పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంద న్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసా గాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే కళ్లబొల్లి మాటలను, బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చీపురుపల్లి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌నుగెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



పోలాయవలసలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చంద్రబాబు హామీలు నీటిమీద రాతలే..

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చే హామీలు నీటి మీద రాతల్లాంటివని, మాటమీద నిలబడే నైజం, నిజాయితీ ఆయనకు లేదని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరస య్య అన్నారు.మండలంలోని ఎం.గుమడాం, కొత్తభగ్గాం గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని చెప్పారు. ఓట్ల కోసం చంద్రబాబు ఎన్ని అబద్ధాలైనా అలవోకగా చెబుతాడని, 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఒక్క హామీనైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకూ వెన్నుపోటు పొడిచారని, రుణమాఫీ పేరుతో రైతులను, డ్వాక్రా సంఘాల మహిళలను మోసం చేశారని గుర్తు



కొత్తభగ్గాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

చేశారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధమని, పేదల పక్షపాతి సీఎం జగన్‌కు మీరంతా అండగా నిలిచి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈనెల13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఎం.గుమడాం, కొత్తభగ్గాం సర్పంచ్‌లు రాము నాయుడు, పల్లి కావ్య, జెడ్పీటీసీ తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, మండల, స్థానిక నాయకులు బెల్లాన త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల సమరంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఎన్నికల కమిషన్ తొలుత పోస్టల్ బ్యాలెటింగ్ కోసం మూడు రోజులు కేటాయించగా ఉద్యోగుల విన్నపం మేరకు మరో రెండు రోజులు గడువు పొడిగించింది. ఈనెల 5వ తేదీ నుంచి గురువారం వరకూ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించారు. నియోజకవర్గంలో 2,132 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా 5వ తేదీన 563, 6వ తేదీన 787, 7వ తేదీన 477, 8వ తేదీన 192, 9వ తేదీన 48 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు ఆర్‌ఓ మురళీకృష్ణ చెప్పారు. అయిదు రోజుల్లో మొత్తం 2067 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, 65 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోలేదు. మొత్తంగా 95.65 శాతం ఓట్లు నమోదయ్యాయి.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

ప్రచార పర్వం

ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు ప్రభంజనం సృష్టించనుందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరఫున గురువారం ప్రచారం నిర్వహించారు. సంక్షేమ, సుపరిపాలన కొనసాగింపునకు సీఎం జగన్‌కు అండగా ఉండడానికి రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. – సాక్షి నెట్‌వర్క్



బొండపల్లి:గరుడుబిల్లిలో మాట్లాడుతున్న బొత్స సాయిగురునాయుడు



గజపతినగరం: గజపతినగరంలో ఇంటింట ప్రచారం చేస్తున్న నాయకులు



దత్తిరాజేరు: దత్తిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి



కొత్తవలస: వియ్యంపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ

సంక్షేమ రథసారథి జగనన్నను ఆశీర్వదించండి



కొత్తవలస: మంగళపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ/కొత్తవలస: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే పరమావదిగా పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు కోరారు. వేపాడ మండల కేంద్రంతో పాటు కొత్తవలస మండలంలోని మంగళపాలెం గ్రామంలో పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోల గురువులతో కలిసి గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మంగళపాలెంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ గొరపల్లి శివ,సర్పంచ్ ఐతంశెట్టి దుర్గ, ఎంపీటీసీ ఐతంశెట్టి నాగమణి,నాయకులు కోరుబిల్లి స్వామినాయుడు,అమ్మా శ్రీను,అనీల్,రాజు, వేపాడలో సర్పంచ్ మెలిపాక అర్జునమ్మ, ఎంపీటీసీ గాడి గంగ తల్లి, డీసీసీబీ చైర్మన్ చిన రామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వేపాడ: వేపాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి